సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 28 జనవరి 2025 | పేజీలు 8

## నిధులు తెచ్చిన ఎంపీ బాలశౌరికి ధన్యవాదాలు

రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే 2



# ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌ను తరుచు సందర్శిస్తుంటా



- గ్రౌండ్ లెవల్లో నేను చూసిందే నమ్ముతా
- ప్రస్తుతం హైస్కూల్లో 350కి పైగా పిల్లలు చదువుతున్నారు
- చదువుతోపాటు ఉచితంగా భోజనం, వసతి సౌకర్యాలు అందిస్తున్నాం
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి
- భువనేశ్వరికి విద్యాకుటుంబం ఘన స్వాగతం
- పిల్లలతో కలిసి భోజనం చేసి, వసతి సౌకర్యాలు పరిశీలించి
- మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు

వివరాలు 2లో



## తప్పు చేసిన వారు తప్పించుకోలేరు

7లో



## అడ్మిన్ డి.సి.పి.గా కె.జి.వి.సరిత

• 8లో..





# రుణాల లక్ష్య సాధనకు కృషి చేయాలి

- పీఎం సూర్యఘర్ ద్వారా 1లక్ష 10 వేల మందికి రుణాల లక్ష్యం..
- రుణాల మంజూరులో వెండర్లు, బ్యాంకర్లకు మధ్య సమన్వయం అవసరం
- ఇంధన రంగంలో స్వయం సమృద్ధిలో బ్యాకర్ల భాగస్వామ్యం అవసరం
- సమిష్టి భాగస్వామ్యంతో సౌరశక్తి వినియోగంలో అగ్రగామిగా నిలుపుదాం..
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానెల్ కనెక్షలను ఏర్పాటు చేసేందుకు 1 లక్ష 10 వేల మంది లబ్ధిదా రులకు రుణాలను మంజూరు చేయాలన్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు బ్యాకర్లు కృషి చేయాలని, రుణాల మంజూరులో వెండర్స్ బ్యాంకర్స్ మధ్య సమన్వయం అవసరమని, సమిష్టి కృషితో లక్ష్యాలను సాధించి ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో బ్యాకర్ల భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. సూర్యఘర్ పథకం కింద లబ్ధిదా రులకు రుణాలు మంజూరు పై సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో సమా వేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో 2 లక్షల ఇళ్ళకు సోలార్ విద్యుత్ మిగతా 2లో...

## ఫిబ్రవరి 3 నుండి 11 వరకు

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి జాతర

### ఆలయ చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి, ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు



(అమరావతి మేజర్ న్యూస్)

దుమ్ముగూడెం గ్రామంలో ఎంతో ప్రసిద్ధిచెందిన శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం 23వ జాతరకు ముస్తాబవుతోంది.ప్రతి రెండేళ్ళ కొకసారి ముత్యాలమ్మ తల్లి జాతర జరగడం ఆనవాయితీగా వస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుంచి కూడా భక్తులు అమ్మవారి జాతరకు వచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకుంటారు. మాఘమాసం ఫిబ్రవరి 3వ తేదీ నుండి ఫిబ్రవరి 11 వరకు తొమ్మిది రోజులపాటు అమ్మవారి జాతర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి తెలిపారు. భక్తులు అమ్మవారి మహిమలను తెలుసుకుని ఈ దేవాలయం వచ్చి మొక్కుకుంటారు. అనంతరం తమ కోర్కెలు ఫలించాయని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. కళ్యాణాలు కాని వారికి అమ్మవారిని దర్శించుకుని మొక్కుకుంటే వెంటనే 2



(మొదటిపేజీ తరువాయి)

## నిధులు తెచ్చిన ఎంపీ బాలశౌరికి ధన్యవాదాలు

### రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యండకుదురులో బీ. పీ. సీ. ఎల్. సీ. ఎస్. ఆర్. నిధులు రూ.15 లక్షలతో రక్షిత మంచినీటి పథకం ఆధునీకరణ పనులకు ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలపై భారం పడకుండా ఇటీవల త్రాగునీటి సమస్యపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తాను ప్రధాని నరేంద్రమోడీని కలిసి వివరించారన్నారు. తద్వారా విడుదలయ్యే నిధులతో తాగేందుకు అనువైన భూగర్భ జల వనరులు లేక తాగునీటికి ఇబ్బంది పడే గ్రామాలను గుర్తించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని, స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరాకు సీ.ఎస్.ఆర్. నిధులు తెచ్చిన ఎంపీ బాలశౌరికి ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్( రాజా) , రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, తెదేపా నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు, ఉప సర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్ ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 3 నుండి 11 వరకు

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి జాతర



వివాహాలు జరుగుతాయని పలువురు విశ్వసిస్తున్నారు. జాతర తొమ్మిది రోజులు అమ్మవారికి ప్రతేక అలంకరణ, విశేషమైన పూలమాలలతో, మేళతాళాలు,డప్పు వాయిద్యాలతో అమ్మవారు పూజలను అందుకొని భక్తులను అనుగ్రహిస్తారు. దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.జాతర వూరేగింపులో గరగరల డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణ ! అమ్మవారి జాతరలో తొమ్మిది రోజులలో మూడు పర్యాయాలు అమ్మవారి ప్రతిరూపాలైన గరగరలను డప్పు వాయిద్యాలు, విచిత్ర వేషధారణలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొని భక్తులు అందించే ప్రసాదాలు, మంగళ హారతులను అమ్మవారికి సమర్పిస్తారు.జాతర చివరి రోజున 11 వ తేదీన గరగరల వూరేగింపులో వేలాది మంది భక్తులు పాల్గొంటారు.తూర్పు గోదావరి జిల్లా కళాకారులచే కాంతారా సెటింగ్స్ తోపాటు భద్ర కాళీమాత నృత్యాలు, గిరిజన నృత్య ప్రదర్శన, కొమ్ము డ్యాన్సులు, డప్పు వాయిద్యాలు,వివిధ వేషధారణలు,బాణాసంచాల నడుమ చివరి.ఊరేగింపు జరుగుతుంది.వివిధ ప్రాంతాలనుండి దుమ్ముగూడెం వచ్చిన భక్తులు ఆనందంతో పరవశించిపోతారు.జాతర కార్యక్రమాలను జయప్రదం చేయాలని, భక్తులు సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆలయ ఛైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.జాతర తొమ్మిది రోజులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నివేల మంది వచ్చినా అన్నదానం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ ఛైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి అమ్మవారి జాతర సమయంలో రాత్రి సమయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తాయని ముత్యాలమ్మ తల్లి ఆలయ ఛైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి కార్యక్రమాలను వివరించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పేరుగాంచిన కళాకారులచే జాతరలో ప్రతిరోజూ అమ్మవారి కళావేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. 3వ తేదీ మొదటి రోజున హైదరాబాద్ కళాకారులచే,బాబీ ఈవెంట్స్,4వ తేదీన హైదరాబాద్ సురభి డ్రామా ధియేటర్ వారిచే మాయా బజార్ నాటకం,5వ తేదీన భీమవరం వారిచే మోహన్ ఆర్కెస్ట్రా మ్యూజికల్ నైట్, 6వ తేదీన తణుకు వారిచే స్వప్న ఆర్ట్స్ సినీ డూప్ డ్యాన్స్ హంగామా,7వ తేదిన తాడేపల్లి గూడెం వారిచే గుడ్విల్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్,8వ తేదీన భీమవరం వారిచే స్వాతీ ఆర్కెస్ట్రా,9వ తేదీన ఉమ్మడి రాష్ట్రాలలో పేరుగాంచిన విశాఖపట్నం వారిచే "పల్సర్ బైక్ ఝాన్సీ,రమేష్ మాష్టర్ డ్యాన్స్ హంగామా10వ తేదీన విశాఖపట్నం వారిచే సుప్రీం ఆర్కెస్ట్రా సినిమా మ్యూజికల్ నైట్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు ఛైర్మన్ గణేష్ రెడ్డి వివరించారు

# ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌ను తరుచు సందర్శిస్తుంటా...



- గ్రౌండ్ లెవల్లో నేను చూసిందే నమ్ముతా
- ప్రస్తుతం హైస్కూల్లో 350కి పైగా పిల్లలు చదువుతున్నారు
- చదువుతోపాటు ఉచితంగా భోజనం, వసతి సౌకర్యాలు అందిస్తున్నాం
- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి
- భువనేశ్వరికి విద్యాకుటుంబం ఘన స్వాగతం
- పిల్లలతో కలిసి భోజనం చేసి, వసతి సౌకర్యాలు పరిశీలించి మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌ను ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం సందర్శించారు. భువనేశ్వరికి పాఠశాల విద్యాకుటుంబం ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థినీ, విద్యార్థులు ట్రస్ట్ జెండాలు చేతబూని కవాతు నిర్వహిస్తూ భువనేశ్వరికి స్వాగతం పలికారు. ఎన్టీఆర్ ట్రస్ట్ పతాకాన్ని ఆవిష్కరించిన భువనేశ్వరి విద్యార్థులతో ముచ్చటించారు. డైనింగ్ హాలులో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం నాణ్యత పరిశీలించారు. క్లాస్ రూమ్. డిజిటల్ క్లాస్ రూమ్, హాస్టల్ గదులు పరిశీలించారు. సమావేశ మందిరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి విద్యార్థులందరినీ పలకరిస్తూ వారితో ఆప్యాయంగా గడిపారు. సౌకర్యాలు ఎలా ఉన్నాయంటూ ఆరాతీశారు. చక్కగా చదువుకుని ఎన్టీఆర్ స్కూల్ విద్యార్థులమని సగర్వంగా చాటిచెప్పాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు, సీవోవో అడుసుమిల్లి గోపి, యోగంనాయుడు, ప్రిన్సిపాల్ జి.మదుసూధనరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతూ, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నడుపుతున్న స్కూల్స్‌ను తరచుగా సందర్శిస్తుంటానని తెలిపారు. మూడు నెలలకు, ఆరు నెలలకు వీలుకుదిరినప్పుడల్లా సర్ప్రైజ్ వస్తుంటానని చెప్పారు. స్కూల్లో పిల్లలను ఎలా చూసుకుంటున్నారు. ఫ్యాకల్టీ ఎలా చెబుతున్నారనే విషయాలు తెలియాలి కాబట్టి గ్రౌండ్ లెవల్లో నేను చూసిందే నమ్ముతానని భువనేశ్వరి అన్నారు. గండిపేటలో స్కూల్, ఉమెన్స్ కాలేజీ నడుపుతున్నామనీ, వాటిలో వచ్చిన లాభాలను ఈ స్కూల్ నిర్వహణకు ఖర్చుచేస్తామన్నారు. ప్రస్తుతం హైస్కూల్లో 350కి పైగా పిల్లలు చదువుతున్నారనీ, ప్రతి ఏటా 40మందిని కొత్తగా తీసుకుంటున్నామని తెలిపారు. చదువుతోపాటు ఉచితంగా భోజనం, వసతి సౌకర్యాలు అందిస్తున్నట్లు వివరించారు.

### భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు

ఎన్టీఆర్ హైస్కూల్కు వచ్చిన భువనేశ్వరిని ఎన్నారై బొబ్బా గోవర్ధన్, టీడీపీ పరిశీలకులు కన పర్తి శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు, చల్లపల్లి మండల నేతలు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్కుమార్, ముమ్మనేని నాని, వేమూరి రమేష్బాబు, గుత్తికొండ వంశీకృష్ణ, మోర్ల శివ, షేక్ నబీఘోరి, మేకా వెంకటేశ్వరరావు, మేకా శ్రీనివాసరావు, మేడికొండ విజయ్, కోట సాయి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

### చల్లపల్లి రాజా కోటను సందర్శించిన నారా భువనేశ్వరి



సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చల్లపల్లి రాజా కోటను సందర్శించారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌కు వచ్చి తిరిగివెళుతూ కోటకు వెళ్లారు. కోట పరిసరాలు, ఆవరణలోని విగ్రహాలు, రాజా వారి వంశ వృక్షం, కోటలోని గదులను పరిశీలించారు. మెట్లు ఎక్కిపై అంతస్థుకు సైతం వెళ్లారు. స్నేహితురాలితో కలిసి చల్లపల్లి రాజా విగ్రహం వద్ద ఫొటోలు దిగారు. శాఖమూరి వెంకట చలపతిబాబు కోట వివరాలను భువనేశ్వరికి తెలియచేశారు. మేనేజర్ కోటేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం రాజ్యలక్ష్మి, టీడీపీ నేత రావి చిట్టిలు భువనేశ్వరికి స్వాగతం పలికారు. భువనేశ్వరినీ, స్నేహితురాలినీ దుశ్శాలువాలతో సత్కరించారు.



# రుణాల లక్ష్య సాధనకు కృషి చేయాలి





(మొదటిపేజీ తరువాయి)

ప్యానెల్‌ను అమర్చి జిల్లాను అగ్ర గామిగా నిలపాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో 1లక్ష 10 వేల మంది లబ్దిదారులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ధారించామన్నారు. ఇప్పటివరకు 787 మంది లబ్దిదారులు రుణాల కొరకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. 651 మంది లబ్దిదారులు 10 శాతం బాగస్వామ్యాన్ని చెల్లించడం జరిగిందన్నారు. లబ్దిదారులు ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రజలకు కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సూర్యఘర్ పథకం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాయన్నారు. లబ్దిదారులు రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల ప్రభుత్వ రాయితీతో ఇంటి కప్పుపై ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుందన్నారు. ప్రభుత్వ రాయితీ మినహా మిగిలిన సొమ్మును బ్యాంకర్లు రుణంగా మంజూరు చేయవలసి ఉంటుందన్నారు. కేటాయించిన లక్ష్యాల సాదనలో వెండర్లకు బ్యాంకర్లకు మధ్య సమన్వయం అవసరమన్నారు. బ్యాంకర్లు కాలయాపన చేయకుండా స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి తక్షణమే రుణాలను మంజూరు చేయాలన్నారు. లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసిన నివేధికల వివరాలను ప్రతి రోజు సమర్పించాలని ఆయన అన్నారు. పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల కనెక్షన్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ఇప్పటివరకు దాదాపు 65 వేల మంది లబ్దిదారులు ప్యానెల్‌ను పొందేందుకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. సౌర శక్తి ద్వారా కాలుష్యం లేని పర్యావరణ హిత ఇంధనాన్ని పొందొవచ్చునని, ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు అవసరమైన రుణాలను తక్షణమే మంజూరు చేసి పథకం అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో ఎల్‌డియం కె. ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, కెడిసిసి బ్యాంక్ ఎజియం వాసవి కుమారి, బ్యాంక్ ఆప్ బరోడ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, కెనర బ్యాంక్, ఇండియన్ ఒవర్ సీస్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకుల అధికారులు, సెవెన్ రేస్ నెట్ మ్యాటరింగ్, విజేత సోలార్ మార్కెటింగ్ ఎజెన్సీ, సూర్య పవర్ ట్రీ, ఆల్ఫా సోలార్ ఇంజనీర్స్, ధక్షిణ్ సోలార్ పవర్, శ్రీ లక్ష్మీ మారుతి ఇంజనీరింగ్, తదితర సోలార్ ప్యానెల్ పంపిణీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉషా ఉతుప్, మృణాల్ ఠాకూర్‌లతో ప్రత్యేక ఆకర్షణగా తనైరా యొక్క మొదటి బ్రాండ్ చిత్రం



**విజయవాడ, జనవరి 27, మేజర్ న్యూస్ :** టాటా గ్రూప్ కు చెందిన తనైరా తమ మొట్టమొదటి బ్రాండ్ ప్రచారాన్ని ఆవిష్కరించింది, విశ్వాసం, ప్రామాణికత, స్వచ్ఛత, హస్తకళా నైపుణ్యం, వైవిధ్యభరితమైన భారతీయ చేనేత వంటి వాటి ప్రధాన వాగ్దానాలను బలోపేతం చేయడానికి రూపొందించిన వ్యూహాత్మక కార్యక్రమమిది . ఈ ప్రచారంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌తో పాటు చీరల పట్ల ఆమెకున్న ప్రగాఢ ప్రేమకు ప్రసిద్ధి చెందిన ఉషా ఉతుప్ ఉన్నారు. వీరిరువురూ , దేశంలోని వస్త్ర వారసత్వాన్ని సంరక్షించడానికి, ప్రోత్సహించడానికి బ్రాండ్ యొక్క అంకితభావాన్ని సజీవంగా వెలుపలికి తీసుకువస్తారు, అదే సమయంలో వినియోగదారులకు తగిన సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకోవడానికి అధికారం ఇస్తారు. ఈ ప్రచారం చేతితో నేసిన చీరలు, అవి తీసుకువెళ్లే కథల యొక్క శాశ్వత సొగసును వెల్లడి చేస్తుంది, సంప్రదాయం, ధోరణులు రెండింటిలోనూ నిస్సందేహంగా గొప్ప చీరలను కోరుకునే వారికి తనైరా అంతిమ గమ్యస్థానంగా పునరుద్ఘాటిస్తుంది. ఈ చిత్రం శక్తివంతమైన తనైరా స్టోర్‌లో జరుగుతుంది, ఇక్కడ మృణాల్ ఠాకూర్ అద్భుతమైన రీతిలో స్వచ్ఛమైన పట్టు చీరను కట్టుకుని ఉషా ఉతుప్ యొక్క 'నైపుణ్యం తో కూడిన' అభిప్రాయాన్ని కోరుతూ కనిపిస్తారు. దైనందిన జీవితంలో ఒక భాగం అయిన ఉల్లాసభరితమైన మార్పిడితో కూడిన సంభాషణ క్రింది ఉంటుంది, ప్రతి ఉత్సాహవంతమైన చీర కొనుగోలుదారులతో అది ప్రతిధ్వనిస్తుంది. సరైన బట్టను ఎంచుకోవడం నుండి చీర యొక్క ప్రామాణికతను అంచనా వేయడం వరకు చాలా మంది వినియోగదారులు కలిగి ఉన్న సాధారణ సమస్యలను పరిష్కరిస్తూ వారి సంభాషణ ఆకర్షణీయతను జోడిస్తుంది. ఆహ్లాదకరమైన క్షణాల శ్రేణి ద్వారా, ఈ చిత్రం తనైరా చీరల యొక్క ప్రత్యేక లక్షణాలను నొక్కి చెబుతుంది, స్వచ్ఛమైన పట్టు ఆధారాలు, సిల్క్ మార్క్ ట్యాగ్‌తో గర్వంగా సర్టిఫికేట్ చేయబడ్డాయి, దేశవ్యాప్తంగా ఉన్న మాస్టర్ కళాకారులచే రూపొందించబడిన అద్భుతమైన డిజైన్లు ఇక్కడ ఉంటాయి. విశ్వసించగలిగే పారదర్శకత, ప్రామాణికత, హస్తకళను తనైర అందజేస్తుందని వినియోగదారులకు భరోసా ఇస్తూనే, ఈ పీస్ ల యొక్క శాశ్వతమైన ఆకర్షణకు ప్రాణం పోస్తుంది. ఈ ప్రచారంపై తన ఆలోచనలను పంచుకున్న గాయని ఉషా ఉతుప్ మాట్లాడుతూ "నాకు, చీరలు నా వస్త్రధారణలో ఒక భాగం మాత్రమే కాదు, అవి నా వ్యక్తిగత గుర్తింపులో ఒక భాగం. సమకాలీన డిజైన్ వివరణలను ఆలింగనం చేసుకుంటూ చీర నేయడం యొక్క కళను సంరక్షించడంలో తనైరా యొక్క నిబద్ధత సాంస్కృతిక వారసత్వం, వ్యక్తిగత వ్యక్తీకరణను జరుపుకునే నా స్వంత విలువలను ప్రతిబింబిస్తుంది. తమ వార్డ్‌రోబ్‌లో శైలి, అర్థం రెండింటికీ విలువనిచ్చే మహిళలకు వాటిని అందుబాటులోకి తెస్తూనే, చీరల కలకాలం అందాన్ని జరుపుకునే బ్రాండ్‌తో పొలుపంచుకోవడం నిజంగా ప్రత్యేకమైనది. ఈ కథనం అద్భుతమైన కంజీవరం చీర చుట్టూ తిరుగుతుంది, ఇందులో 'ఏనుగు డిజైన్', అత్యుత్తమ స్వచ్ఛమైన జరీతో అల్లిన మెరుపుతో కూడిన కొరవాయి అంచు, భారతదేశపు నేత సంప్రదాయాల యొక్క అసమానమైన హస్తకళల ద్వారా ప్రత్యేకమైన ఇంకా శాశ్వతమైన డిజైన్‌లకు జీవం పోయడంలో తనైరా యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. ఉతుప్ మాట్లాడుతూ , "ఈ భాగస్వామ్యం చీరల పట్ల నా చిరకాల ప్రేమకు సహజమైన పొడిగింపుగా, ప్రపంచంతో పంచుకోవడానికి అర్థమైన హస్తకళాకారులకు మద్దతు ఇవ్వాలనే నా అభిరుచిగా భావిస్తున్నాను" అని అన్నారు.

## రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ 3వ ఎడిషన్ ప్రారంభం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** 'లివింగ్ ఇట్ లార్జ్' యొక్క స్ఫూర్తిని సంబరం చేస్తూ, సీగ్రామ్ రాయల్ స్టాగ్ హైదరాబాద్ బౌల్డర్ హిల్స్‌లో జనవరి 25న గొప్ప ప్రదర్శనతో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ యొక్క ఎంత గానో ఊహించిన ప్రారంభాన్ని సూచించింది. ఇంతకు ముందు ఎడిషన్స్ యొక్క విజయాలు ఆధారంగా రూపొందించబడిన ఈ ఏడాది ఫెస్టివల్ ఉత్తమమైన మ్యూజిక్, గేమింగ్ వినోదాన్ని ఒక చోటకు తీసుకురావడం ద్వారా మరింతగా ఆధిక్యతను సంపాదించింది. భారతదేశపు అత్యంత విజయవంతులైన కళాకారుల ద్వారా పెర్ఫార్మెన్స్ లను అనుభవించడానికి వేలాది ఔత్సాహికులు ఒక చోట చేరడంతో ఈ సాయంత్రం అనూహ్యమైన ప్రతిస్పందనను పొందింది. ఈ కార్యక్రమం ఉత్సాహవంతమైన మ్యూజిక్, ఉల్లాసవంతమైన పెర్ఫార్మెన్స్ లు, సాటిలేని ఉత్సాహం యొక్క గుర్తుండిపోయే నైట్ ను అందచేసింది.

## గీత కులాలకు మద్యం షాపు కేటాయింపు



**కంచికచర్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గీత కులాల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా మద్యం దుకాణాలను కేటాయించడం కేటాయించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ అశ్రఫున్నిసా బేగం సోమవారం తెలిపారు. కంచికచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఒక మద్యం దుకాణం గౌడ కులానికి వీరులపాడు మండలంలో నోటిఫై చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి రెండు లక్షల రూపాయలు దరఖాస్తు రుసుముగా ప్రభుత్వానికి చెల్లించి సంబంధిత గౌడ కులానికి చెందిన ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఇందుకుగాను ప్రభుత్వం దుకాణం యొక్క లైసెన్స్ ఫీజు మొత్తంలో 50 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. గీత కులాల మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తులను ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో ఫిబ్రవరి 5వ తారీఖు వరకు స్వీకరించడం జరుగుతుందని అదేవిధంగా గీత కులాల మద్యం దుకాణాలకు ఫిబ్రవరి 7 తారీఖున జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కేటాయింపులు జరుగుతాయని తెలియజేశారు.

## గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌ను విడుదల చేసిన సామ్సంగ్ ఇండియా



**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, వినియోగదారులు తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 25 ప్లస్, గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్ ఫోన్లను ముందస్తు ఆర్డర్ చేయవచ్చని ప్రకటించింది, ఇవి సామ్సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన, సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ కంపానియన్ గా కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తాయి. గెలాక్సీ చిప్ సెట్ కోసం మొట్టమొదటిసారిగా అనుకూలీకరించిన స్నాప్ డ్రాగన్ ఆర్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్ఫామ్ గెలాక్సీ ఏఐ కోసం అత్యున్నత ఆన్-డివైస్ ప్రాసెసింగ్ శక్తిని, గెలాక్సీ యొక్క తదుపరి తరం ప్రో విజువల్ ఇంజిన్ తో ఉన్నతమైన కెమెరా పరిధి, నియంత్రణను అందిస్తుంది.

## పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు జీతాలు పెంచాలి



**కంచికచర్ల జనవరి 27 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ల కు జీతాలు పెంచాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు ఎం. సోమేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ పార్ట్ టైం వర్కర్ అని చెప్పి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఫుల్ టైం వర్కర్లుగా వారితో పనిచేస్తున్నారని అన్నారు. తరగతి గదులను, బాత్రూములను శుభ్రం చేయడంతో పాటు పిల్లలను కంట్రోల్ చేయటం, టీ, మంచినీళ్లు, రికార్డులను అందించడం, జిరాక్సులు తీసుకోని రమ్మనడం తదితర పనులు చేస్తున్నారని తెలిపారు. వారందరినీ ఫుల్ టైం వర్కర్లుగా గుర్తించి వారికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఒక్కొక్క ఆయాకు కనీసం 5,6 నెలల జీతాలు బకాయిలు ఉండేవని అన్నారు. ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల జీతాలు ఇవ్వాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సిక్ లీవ్‌లు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ అమలు చేయాలని యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం, కంచికచర్ల మండలం స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు, కార్యదర్శులు యశోద, రజిని తదితరులు పాల్గొన్నారు.

## కంటి గాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కంటి గాయాలతో దృష్టిలోపం సమస్యలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** చిన్న చిన్న కంటి గాయాల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఎల్వీపీఈఐ కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ సుష్యాంక్ అశోక్ భలేరావో తెలిపారు. సోమవారం నగరంలోని డాక్టర్ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో కంటికి తగిలే గాయాలు (ఓక్యులర్ ట్రామా) గురించి నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ సుష్యాంక్ అశోక్ భలేరావో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న గీతలు నుండి తీవ్రమైన గాయం వరకు ఓక్యులర్ గాయాలు దృష్టి జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయన్నారు. ఇది తీవ్రమైన దృష్టి లోపం కలిగించే అవకాశం ఉందని, అందువల్ల అవగాహనను సృష్టించడానికి రోగులకు రోగులకు అవగాహన కల్పించడానికి ఓక్యులర్ గాయం యొక్క ప్రమాదాన్ని తగ్గించడానికి వ్యూహాలపై కొన్ని నివారణకు సంబంధించిన రోగులకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం అన్నారు. ప్రమాదాలు, క్రీడలు, వినోద సంబంధిత గాయాలు (బాస్కెట్‌బాల్, హాకీ, రాకెట్ క్రీడలు), గృహ ప్రమాదాలు, రసాయన బహిర్గతం (గృహ క్లీనర్లు, సౌందర్య సాధనాలు, మొక్కలు) బాణసంచా గాయం ఈ తరహా గాయాలు 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న రోగులలో 50 శాతం పైగా సంభవించాయని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. పిల్లల్లో కూడా ఈ గాయాలు చాలా సాధారణంగా జరుగుతాయి అన్నారు. కంటికి గాయాలు తగిలిన తర్వాత వైద్యం పొందే కన్నా, ముందస్తు జాగ్రత్తలతోనే కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. కళ్ళజోడు వాడడం, క్లీనింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, ప్రమాదకర వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఏదైనా సందర్భంలో కంటికి చిన్న గాయం తగిలినా, అశ్రద్ధ వహించకుండా కంటి వైద్యుల్ని సంప్రదించాలన్నారు. కంటికి తగిలిన చిన్న గాయాలే తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## ఐదు లక్షల అమ్మకాల మైలురాయిని దాటిన రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350



**విజయవాడ, మేజర్ న్యూస్ :** మిడ్‌సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామిగా కొనసాగుతున్న రాయల్ ఎన్‌ఫీల్డ్, తన కాంపాక్ట్, స్టైలిష్ రోడ్‌స్టర్ హంటర్ 350 ఇప్పుడు ఐదు లక్షల విక్రయాల మైలురాయిని దాటినట్లు ప్రకటించింది. ఆగస్టు 2022లో విడుదలైన హంటర్, ప్రపంచవ్యాప్తంగా ఐదు లక్షల మంది సంతోషకరమైన యజమానులను కలిగి ఉన్న, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మోటార్‌సైకిల్ మోడళ్లలో ఒకటిగా నిలిచింది. పట్టణ అన్వేషకులు, నూతన తరం రైడర్ల కోసం తయారు చేసిన హంటర్ 350, రాయల్ ఎన్‌ఫీల్డ్ డీఎన్ఏతో చురుకుదనాన్ని, శైలిని, వినోదాన్ని మిళితం చేస్తుంది. దాని కూల్ స్టైలింగ్, డైనమిక్ పనితీరు, ఆధునిక రెట్రో ఆకర్షణతో, హంటర్ 350 నేటి యువ రైడర్లకు ప్రాధాన్యతనిచ్చే ఎంపిక. పట్టణ రద్దీ ప్రదేశాలలో ఇరుకైన ప్రదేశాలలో ప్రయాణించినా, లేదా నగరంలోని చల్లని పరిసరాల్లో తిరుగుతున్నా, లేదా బహిరంగ రోడ్ల మార్గంలో ప్రయాణించినా, యువ రైడర్లు దాని వేగవంతమైన చురుకుదనం, నమ్మకమైన యుక్తి కోసం హంటర్ 350ని ఎంచుకుంటున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం తేదిన 1వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 30 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి వెంకటేశ్వర శర్మ ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

# అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను నెం.1లో నిలపండి

## మండల, డివిజన్ స్థాయిలోనూ గ్రీవెన్స్ డేను సమర్థవంతంగా నిర్వహించండి

## జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 145 అర్జీలు

## కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 27, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను నెం.1లో నిలిపేందుకు అధికారులు నిబద్ధతతో కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి 145 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 56, పురపాలక పట్టణాభివృద్ధికి 30, పోలీస్ శాఖకు 9 అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్, సర్వే విభాగాలకు ఏడు చొప్పున, విద్యాశాఖకు సంబంధించి 6 అర్జీలు వచ్చాయి. ఉపాధికల్పన 5, ఆరోగ్యం 4, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం 3, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 3 అర్జీలు రాగా వ్యవసాయం, ఏపీఎస్ ఆర్‌టీసీ, పౌర సరఫరాలు, ఇరిగేషన్‌కు రెండు చొప్పున అర్జీలు అందాయి. అదేవిధంగా ఏపీసీపీడీసీఎల్, సహకారం, డీఆర్‌డీఏ, గృహ నిర్మాణం, పరిశ్రమలు, ఇంటర్మీడియెట్ విద్య, సాంఘిక సంక్షేమం శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల విశ్వాసం చూరగొనేలా దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. గడువులోగా అర్జీని పరిష్కరించడంతో పాటు నాణ్యంగా పరిష్కరించడం కూడా అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు లాగిన్‌లో ఉన్న అర్జీలతో పాటు డ్యాష్‌బోర్డులోని స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. డివిజనల్, మండలస్థాయిలోనూ గ్రీవెన్స్‌డేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై ప్రత్యేక దృష్టిపెట్టండి**

గ్రామీణ, పట్టణ ప్రాంత అధికారులు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ఉత్పాదకత పెంచేందుకు ఎంపీడీవోలు కృషిచేయాలని ఆదేశించారు. వారంలోగా అన్ని కేంద్రాలను తనిఖీ చేసి, ఆయా కేంద్రాల్లో వర్మీ కంపోస్టు తయారీ సమర్థవంతంగా జరిగేలా చూడాలన్నారు. మునిసిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగ నిషేధం, తడిచెత్త పొడిచెత్తను వేరుచేయడం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘనలకు తీసుకునే చర్యలను కూడా స్పష్టంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 77 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యపరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్. ఉదయా రాణి, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 77 ఫిర్యాదులపై భాధితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. ఈరోజు అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 21, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 10, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 02, భూవివాదాలకు సంబంధించినవి 22, సైబర్ నేరాలకు సంబంధించినవి 01, వివిధ మోసాలకు సంబంధించినవి 06, దొంగతనాలకు సంబంధించినవి 01, కొట్లాటకు సంబంధించినవి 01, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 13, మొత్తం 77 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## గవర్నర్ ఎట్ హోమ్‌లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విజయవాడలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ తమ రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మర్యాద పూర్వకంగా కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న సహకారంపట్ల ధన్యవాదములు తెలిపారు.

# ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించండి

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా శాఖాధిపతులు ఫీల్డ్ లెవెల్‌లో వెళ్లి, వెరిఫై చేసిన తర్వాతే తగిన పరిష్కారం అందిస్తున్నారని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని, ప్రధాన కార్యాలయంలోనే కాకుండా జోనల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తూ నిత్యం పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 16 ఫిర్యాదులు అందగా అందులో ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం లో 8 అందుకున్నారు, ఇంజనీరింగ్ 7, హౌసింగ్ ఒకటి, ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి విజిఎస్‌వి.ప్రసాద్, డెప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి.సృజన, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఇంచార్జ్ ఎస్టేట్ ఆఫీసర్, జోన్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, సుపరింటెండింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, ఆర్ఎఫ్ఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## సబ్ జోన్ ఆటల పోటీలలో... సత్తా చాటిన అవనిగడ్డ విద్యార్థులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 84వ గ్రేట్ మెమోరియల్ బాలుర సబ్జూ ఆటల పోటీలలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ నెల 23 నుండి 25 తేదీ వరకు నాగాయలంక మండలం తలగడదీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సబ్ జోన్ ఆటల పోటీలలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలో సీనియర్స్ బాలుర కేటగిరిలో కబాడీ, చెస్ పోటీలలో విన్నర్స్ గాను, జూనియర్ విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ లో విన్నర్స్ గాను, చెస్, షటిల్ బ్యాడ్మింటన్‌లో రన్నర్స్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ఎన్ వి గోపాల్ సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పి టి రామచంద్రరావు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ శ్రీకాంత్, ఏ భాను ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని మరిన్ని విజయాలను సాధించాలని కోరుతూ వారిని అభినందించారు.

## లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సమావేశం




**నందిగామ, జనవరి 27, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు నందిగామ కమ్మ కళ్యాణ మండపంలో డిస్ట్రిక్ మూడవ క్యాబినెట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ గవర్నర్ గద్దె శేషగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సన్నాయి మేళం తో ఆహ్వానించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహించి తదుపరి గవర్నర్ అఫీషియల్ విజిట్ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు మండవ సీతారామయ్య నిర్వహించి సన్మానించారు. ఇద్దరు వికలాంగులకు ట్రై సైకిల్స్ గోపు సుబ్రహ్మణ్యం ధర్మపత్ని జ్ఞాపకార్థం అందజేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి ఎన్విసి కేడర్ తో వారి ప్రదర్శన నిర్వహించారు. తదుపరి జిల్లా తృతీయ క్యాబినెట్ సమావేశంఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణ, ఎన్.టి.ఆర్ జిల్లాలలోని లయన్స్ క్యాబినెట్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా క్యాబినెట్ ఛైర్మన్ యర్రంరెడ్డి గాంధీ సమావేశంను స్పాన్సర్ చేశారు.



# ఘనంగా ఎలక్ట్రిషన్ డే వేడుకలు





**నందిగామ, జనవరి 27, మేజర్ న్యూస్:** పట్టణం లోని నెహ్రూ నగర్‌లో సోమవారం నాడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్యాలయంలో ఎలక్ట్రిషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కూటమినేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంలో మాకు బాసటగా అండగా నిలచి సహాయ సహకారాలు అందించిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోదరుల సేవలు మరువలేనివి ప్రత్యేకంగా ఆనాటి ప్రతిపక్ష నేత ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నందిగామ విచ్చేసినప్పుడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోదరులు అందించిన సేవలు చిరస్మరణీయం. గత వైసిపి పాలనలో ఆ పాలకులు నిర్లక్ష్యంతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి చేసుకోవడానికి పనులు లేక పూట గడవని పరిస్థితి ప్రత్యక్షంగా చూశాము. గత ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను వాటి నిధులను దారి మళ్లించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఐదేళ్ల కాలంలో ప్రజానీకం అనుభవించిన నరకయాతన నుంచి విముక్తి కొరకు ప్రతి ఒక్కరు కసిగా పనిచేసి ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. నాన్న హయాం నుంచి కూడా ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు అంటే ఆయనకు మక్కువ ఎక్కువ మీ సమస్యలన్నింటిపై దృష్టి పెడతాను ప్రత్యేకంగా మీరు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ భవనం కోరుకుంటున్నారు దీనిపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షులు ఇంటిమాల ఆనంద్, సంఘం నాయకులు యార్లగడ్డ కిషోర్, సురేష్, తాడపనేని కొండ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఉర్దూ యుపి స్కూల్ ను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే కు వినతి

**పామర్రు జనవరి 27 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం అలినఖిపాలెం గ్రామంలో గల మండల పరిషత్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయాలని స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజాకు వినతిపత్రం అందించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా గ్రామంలోని ఈ పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కుమార్ రాజాకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ బేగ్, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ జైనాబ్ సుల్తానా బేగం తో కలసి వినతి పత్రాన్ని అందించారు. గ్రామంలోని పాఠశాలలో ఎనిమిదవ తరగతి వరకు చదువుకున్న అనంతరం విద్యార్థులు ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే దూర ప్రాంతం వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, కావున ఈ పాఠశాలను అప్ గ్రేడ్ చేయించాలని వారు కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి ఉన్నత పాఠశాలగా ఈ పాఠశాలకు పదోన్నతి లభించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు





## అధికారులకు ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు

**పామర్రు జనవరి 27 మేజర్ న్యూస్:** పామర్రు మండల తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వీరమాచినేని గీతిక జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నుండి ప్రశంసాపత్రం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నుండి గీతిక ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కాగా ఈ కార్యాలయ తాసిల్దార్ జి రవికాంత్ కూడా ఉత్తమ సేవాపతకం అందుకున్న విషయం విదితమే. అలాగే తోట్లవల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారిగా పనిచేస్తున్న టి. ఉదయభాస్కర్ కూడా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నుండి ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ప్రశంసాపత్రం అందుకున్న ఉదయభాస్కర్ ను మండల పరిషత్ అధ్యక్షురాలు ఇ. రాజమణి, మండల పరిషత్ పాలకవర్గ సభ్యులు, ఎండిఓ కె. రవికాంత్, కార్యాలయ సిబ్బంది, పలువురు మండల స్థాయి అధికారులు అభినందించారు.

# కంకర టిప్పర్లతో జుజ్జూరు రోడ్లో వాహనదారుల ఇక్కట్లు



### అధిక లోడుతో వెళ్తున్న కంకర టప్పరు



**కంచికచర్ల జనవరి 27 మేజర్ న్యూస్ :** దొనబండ క్రషర్ల నుండి టిప్పర్లు అధిక లోడుతో కంకర జుజ్జూర్ రోడ్ నుండి మధిర వైపు తోలుతున్నారు. టిప్పర్ల లో బాడీ పైన ఉన్న కంకర వెళుతున్నప్పుడు కుదుపులు, స్పీడు బ్రేకర్ల వద్ద కంకర రోడ్డుపై పడుతుంది. దీంతో కంచికచర్ల నుండి పెద్దాపురం వరకు రోడ్డు మొత్తం రోడ్డు మార్జిన్ లోను టిప్పర్ల నుండి ఎగిసి రోడ్లపై పడుతున్న కంకర ప్రజలకు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుపై పడుతున్న కంకర వలన ఆర్టీసీ బస్సులకు ఇతర లారీలకు ట్రాక్టర్లకు వెళ్లడానికి అడ్డంకిగా మారటమే గాక వీటి టైర్లు దెబ్బతింటున్నాయి. అంతేగాక టైర్ల కింద పడ్డ కంకర లేచి ప్రజలకు తగిలి గాయాల పాలవుతున్నారు. ద్విచక్ర వాహనదారులైతే ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేత పట్టుకొని ప్రయాణిస్తున్నారు. టిప్పర్ల నుండి కంకర రోడ్డుపై పడకుండా ఆర్ అండ్ బి అధికారులు, పోలీసులు తగిన చర్యలు తీసుకోకపోతే ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉంది. కావున అధికారులు తెగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గవర్నమెంట్ కాలేజీకి 30 వేల విలువ గల పరికరాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తాను చదివిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్ నిర్వహణ కోసం పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ రాసంశెట్టి చంద్రశేఖర్ 30 వేల రూపాయల విలువ గల పరికరాలను ప్రిన్సిపల్ ఎన్.వి నరసింహారావుకు అందచేసారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమాలలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను చదివిన కళాశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, కళాశాల అభివృద్ధికి తనవంతుగా విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులు లేటు సూర్య నారాయణమూర్తి జ్ఞాపకార్థం భౌతిక శాస్త్రం ప్రయోగశాల నిర్వహణకు ఈ పరికరాలను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి శ్రీధర్, ఎస్ వెంకట స్వామి, వి.వి.ఎస్.ఆర్ కృష్ణారావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని చంద్రశేఖర్ ను అభినందించారు.

## శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ కళాశాలలో నేడు జాబ్ మేళా



Andhra Pradesh State Skill Development Corporation
(Department of Skills Development & Training, Govt. of Andhra Pradesh)
JOB MELA in KRISHNA DISTRICT
Date: 28-January-2025 ; Time: 09:30 AM
Venue: S.B.N. Government Junior College, Gudur Road, PEDANA

| S. NO. | COMPANY NAME | JOB ROLE | QUALIFICATION | GENDER | AGE | SALARY | VACANCIES | WORK LOCATION |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Mohan Spintex India Ltd. | CMT/Sewing Operator | 7th to SSC, Inter, Degree | Female | 18 - 35 | As Per Company Norms | 50 | Mallavalli – Bapulapadu(M), Gannavaram |
| | | Helper | ITI (Fitter) | Male | 18 - 40 | | | |
| 2 | YSK Info Tech Pvt. Ltd. | Picker, Packer, Helper | Any Qualification | Male | 18 - 30 | Rs. 11,798 to 12,730 Per Month | 30 | Prasadampadu – Vijayawada |

Documents Required: Resumes, Xerox copies of Qualification Certificates, Aadhar & PAN
Registration Link: https://naipunyam.ap.gov.in/user-registration
Contact: 94404 44033
Command Control : 9988853335, 8712655686, 8790118349, 8790117279
SCAN ME
https://naipunyam.ap.gov.in/ AP State Skill Development AP_Skill

**పెడన, మేజర్ న్యూస్ :** నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.28.01.2025. నేడు అనగా మంగళవారం పట్టణంలోని శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు కలెక్టర్ డి.కె. బాలాజీ, తెలియజేసారు. ఈ సందర్భంగా ఈ జాబ్ మేళాలో, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, వై ఎస్ కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, ఏ పి ఎస్ ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 7 నుండి 10 వ తరగతి, ఐటిఐ(ఫిట్టర్స్), ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, జనవరి 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా లింక్‌లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 94404 44033 నంబర్ను సంప్రదించాలని కోరారు.

## ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించిన సర్పంచ్



**పామర్రు జనవరి 27 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులను గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన కాలువలను అత్యంత నాణ్యతతో తవ్వేందుకు ఈ పథకం కింద కూలీలు పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద కాలువను తవ్వడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఈ పనులు ఉంటాయన్నారు. ఉపాధి హామీ కూలీలకు కూలి లభించడంతోపాటు రైతులకు కూడా ప్రయోజనకరమైన పంట కాలువలను గ్రామాల్లో నాణ్యతతో తవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు, ఉప సర్పంచ్ కె.శివశంకర్, గ్రామ పంచాయతీ సభ్యులు ఎం. శ్రీనివాసరావు, వి.చిట్టి వెంకటేశ్వరావు, పి.నాగేశ్వరావు, ఎం. తిరుపతిరావు, రాము, పి.సాంబయ్య, ఎస్.ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ పిడుగు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## గవర్నర్ ఏర్పాటుచేసిన తేనీటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**పామర్రు జనవరి 27 మేజర్ న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన "తేనీటి" విందులో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్ తో కరచాలనం చేసి ఆయనకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుమార్ రాజా రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి తేనీటి విందులో పాల్గొన్నారు.

## గొర్రెలపై వీధి కుక్కల దాడి.. పది గొర్రెల మృతి



**కంచికచర్ల జనవరి 27 మేజర్ న్యూస్ :** మొగులూరు గ్రామంలో వీధి కుక్కలు గొర్రెల మంద పై దాడి చేశారు. ఈ దాడిలో 10 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో అయిదు గొర్రెలకు తీవ్ర గాయాలు అయ్యాయని గొర్రెలు యజమాని తెలిపారు.వీటి ఖరీదు సుమారు మూడు లక్షలు ఉంటుందని బాధితుడు వాపోతున్నాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు

## వర్ల ఆనంద్ ఆదరణ కూడికలో వర్ల కుటుంబం



**పామర్రు జనవరి 27 మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సోదరుని కుమారుడు వర్ల ఆనంద్ ఆదరణ కూడికలో రామయ్యతో కలిసి ఆయన కుమారుడు, స్థానిక శాసనసభ్యుడు కుమార్ రాజా పాల్గొన్నారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ టౌన్ లో నివసిస్తున్న ఆనంద్ ఇటీవల మృతి చెందగా ఆయన ఆదరణ కూడిక సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ల రామయ్య కుటుంబ సభ్యులందరూ పాల్గొని చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు.

## కబడ్డీ విజేతలకు బహుమతులందించిన ఉండవల్లి




**పామర్రు జనవరి 27 మేజర్ న్యూస్ :** తోట్ల వల్లూరు మండలం గరికపర్రు గ్రామంలో నిర్వహించిన కృష్ణాజిల్లా స్థాయి ఇన్విటేషన్ కబడ్డి పోటీలు ముగిసాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లోని విజేతలకు రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి తదితరులు పాల్గొని అందజేశారు. ఈ పోటీల్లో ఉయ్యూరుకు చెందిన డీసీ యూత్ జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, వల్లూరుపాలెం జట్టు రెండవ స్థానంలో నిలిచింది. విజేతలకు అతిథులు బహుమతులను అందజేయగా ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవినేని చంద్రశేఖర్ మొదటి వర్ధంతి



**కంచికచర్ల జనవరి 27 మేజర్ న్యూస్ :** కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డులో మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్వగృహంలో ఆయన సోదరుడు దేవినేని చంద్రశేఖర్ మొదటి వర్ధంతి కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి నందిగామ శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, పలువురు తేదేపా నేతలు హాజరయ్యారు. ముందుగా చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు....

# నగరంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్







**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుద్ధం మెరుగుపరచాలని, స్వచ్ఛ మచిలీపట్నంగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం బస్టాండ్ సెంటర్ వద్ద నుండి కోనేరు సెంటర్, పోర్టు రోడ్డు, రైల్వే స్టేషన్ వరకు పర్యటించి పారిశుద్ధ్యం పరిస్థితులు పరిశీలించారు. నగరంలో ప్రతి షాపు ముందు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, చెత్త ఎక్కడపడితే అక్కడ పడకుండా డస్ట్ బిన్స్ ఉపయోగించాలని షాపుల యజమానులకు సూచించారు. ముఖ్యంగా టిఫిన్ బండ్లు,టీ స్టాల్స్ వద్ద తాగేసిన టీ కప్పులు ఎక్కడపడితే అక్కడ పడవేయకూడదని, షాపుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఉద్బోధించారు. షాపు ప్రతి షాపులు వద్ద నుండి శానిటేషన్ సిబ్బంది వాహనాలలో చెత్తను సేకరించి తరలిస్తారని తెలిపారు. ఈ అంశాలపై షాపుల వారికి అవగాహన కల్పించాలని, మునిసిపాలిటీ వాహనాల ద్వారా చెత్త సేకరించే సమయాలు వారికి ముందుగా తెలియచేయాలని సూచించారు. బేబీ సెంటర్ వద్ద నుండి ఆర్ఆర్ భవన్ వెనుక రోడ్డులో, రోడ్డు వెంబడి పాడయిన వాహనాలు, విడిభాగాల స్క్రాప్ తో మార్జిన్ ఆక్రమణలు గమనించిన కలెక్టర్ క్లియర్ చేయించాలని ఆదేశించారు. కూరగాయల మార్కెట్లో కేటాయించిన స్థలానికి మించి ముందుకు వచ్చిన షాపులు వెనక్కి జరిపించాలని, షాపుకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిలయన్స్ మార్ట్ వద్ద బయట చెత్తను గమనించిన కలెక్టర్ రిలయన్స్ సిబ్బందికి క్లాస్ తీసుకున్నారు.పోర్టు రోడ్డులో లైబ్రరీ ఎదుట ఏర్పాటు చేసిన టీ స్టాల్ మార్జిన్ ఆక్రమించి ఏర్పాటు చేసినట్లుగా కనిపిస్తోందని, టౌన్ ప్లానింగ్ అధికారులు వెరిఫై చేయాలన్నారు. నగరంలో డ్రైన్లు లో డీసిల్టింగ్ పనులు చేపట్టుటకు అంచనాలు,సిద్ధం చేయాలన్నారు.నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, 14వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ అడపా రత్నాకర్,మున్సిపల్ అధికారులు,సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



## స్టడీ మెటీరియల్ పంపిణి

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కంభంపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డిపిఆర్టియు ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్'ను డిపిఆర్టియు రాష్ట్ర నాయకులు కొండా రాజ్ కుమార్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజారావు మాట్లాడుతూ ఈమెటీరియల్ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించుటకు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులు చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన సర్పంచ్



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకును సర్పంచ్ తెల్లూరి సురేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్జీవన్ పథకం ద్వారా నిర్మిస్తున్న ఈ ట్యాంకు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ ట్యాంక్ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రతి ఇంటికి నీటి కుళాయిల ద్వారా త్రాగునీరు అందిస్తారన్నారు.

## పెనుమల్లిలో పశు వైద్య శిబిరం ప్రారంభం



**పెదన మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో పాడి పశు పోషకులకు ప్రాధాన్యత ఇస్తున్నామని మండల జడ్పిటిసి అర్జ వెంకట నగేష్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పెనుమల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పెద్దల సమక్షంలో ఈ యొక్క వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. పశు వైద్యులు అల్తాఫ్ హుస్సేన్ పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామానాయుడు, మండల జనసేన అధ్యక్షులు వెంకయ్య, జేఈవో ఎం సూరిబాబు, ఏ హెచ్ ఏ లు రామకృష్ణ, కోటేశ్వరరావు, గోపాల మిత్ర నాగరాజు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## 25వ మచిలీపట్నం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వం

### మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అనేది ఎప్పుడూ మనసుని ఉత్తేజ పరుస్తూనే ఉంటుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించిన "మచిలీపట్నం పూర్వ విద్యార్థుల 25వ ఆత్మీయ కలయిక" లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం అపూర్వమైన అనుభూతి కలిగించిందన్నారు. ఆత్మీయ సమ్మేళనం నాటి స్మృతుల్ని గుర్తు చేసిందన్నారు. వివిధ వృత్తుల్లో రాణిస్తున్న మచిలీపట్నం పూర్వ విద్యార్థులంతా ఒక చోటకు చేరడం సంతోషంగా ఉంది.ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన బాల్యాన్ని, నాటి రోజుల్ని మరోసారి గుర్తు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ మహోత్సవానికి మొదటి సారి హాజరైనప్పుడే మనసంతా సంతోషంతో పులకించిపోయింది. నా స్వస్థల ప్రజలతో ఉన్న స్మృతులు,పూర్వ విద్యార్థుల ఆప్యాయత, వారి స్నేహ బంధాలు అందించిన ఆనందం మాటల్లో వ్యక్తపరచడం అసాధ్యం అన్నారు. ఈ సమ్మేళనం ఒక తీపి జ్ఞాపకంగా నిలిచిపోతుందన్నారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్క బందరు బంధువుకీ మన:పూర్వక ధన్యవాదాలు. పూర్వ విద్యార్థులందరినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచేలా చేసిందని, ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ అందించిన విరాళం రూ 10 నేల విలువల గల 20 జతల క్రీడా దుస్తులు ప్రధానోపాధ్యాయిని అమ్మిరెడ్డి అనుపల్లవి, పి.డి బడే వెంకటేశ్వర రావు సమక్షంలో పాఠశాల విద్యార్థి క్రీడకారులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఉప సర్పంచ్ శీలం శ్రీను , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కోడి కోటేశ్వరమ్మ, వైస్ చైర్మన్ పులగం రాజేంద్ర, పవన్, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది క్రీడా దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ కు ధన్యవాదములు తెలియజేసారు.

# ఏ పార్టీలో ఉన్న తప్పు చేసిన వారు తప్పించుకోలేరు



## పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్

**కృత్తివెన్ను జనవరి 27 మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో తప్పులు చేసి ప్రస్తుతం వివిధ పార్టీలోకి వెళుతున్న నాయకులను ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టే ప్రసక్తే ఉండదని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కృత్తివెన్ను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచేసి ప్రస్తుతం ఇతర పార్టీలోకి వెళితే తప్పించుకోవచ్చనే ధోరణి కొందరి వైసిపి నాయకులలో ఉందని తప్పు చేసిన వారు ఏ పార్టీలో ఉన్న శిక్షకు అర్హులన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన నిబద్ధతతో ఉంటుందని ఎక్కడ ఎవరిని ఉపేక్షించరని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కంపెనీలను తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్ళటం జరిగిందని త్వరలో దాని ప్రతిఫలం చూస్తారన్నారు. ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వంలో జె టాక్స్ పేరుతో పారిశ్రామికవేత్తలను ఇబ్బందులకు గురి చేశారని దీంతో వేలాది కంపెనీలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని తిరిగి గాడిలో పెట్టేందుకు కొంత సమయం పడుతుందన్నారు. ఇప్పటికే వైసీపీ నాయకులు పార్టీకి రాజీనామాలు చేసి వెళ్ళిపోతున్నారని త్వరలో వైసిపి పార్టీ ఖాళీ అవుతుందన్నారు. కూటమిలో మూడు పార్టీలు నాయకులు కలిసే ఉన్నామని పార్టీ పెద్దల ఒప్పందం ప్రకారమే నియోజకవర్గ స్థాయిలో నామినేట్ పదవులు గాని ఇతరత్రా పదవులు గాని ఇవ్వటం జరుగుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ యువగళం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం జన సమరం రిపోర్టర్ కన్నా మోహన్ ఆధ్వర్యంలో జన సమరం పత్రిక క్యాలెండర్ ను, పులగం కేశవులు ఆధ్వర్యంలో విశాలాంధ్ర క్యాలెండర్ ను కాగిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, నీటి సంఘం అధ్యక్షుడు కూనసాని శ్రీనివాస్, తిరుమని ఏసు, కూనసాని చిన్న, నాగిడి చెన్నకేశవులు, గరికి ముక్కు సాల్మన్ రాజు, పాలపర్తి ప్రకాష్ , జాస్తి నాగేశ్వరావు, కూనసాని ఆశోక్, తెలుగుదేశం, జనసేన, బిజెపిపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో పశువులకు వైద్య సేవలు




**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారి పిన్నమనేని మనోజ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ కొడాలి లక్ష్మణరావు వైద్య శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పశువైద్యాధికారి మనోజ్ పశువులకు వైద్య సేవలు అందించారు

## విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ



**కృత్తివెన్ను మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గాంధీ నగరం గ్రామంలో ఉన్న పాఠశాల విద్యార్థులకు విజయవాడకు చెందిన సేవా భారతి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల ను ఉచితంగా పంపిణీ చేశారు. సోమవారం ఆ సంస్థ జోనల్ కార్యదర్శి శుభ శేఖర్ పాల్గొని విద్యార్థులకు బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా భారతి ఆధ్వర్యంలో మండలంలోని 14 గ్రామాల్లో విద్యార్థులకు ట్యూషన్ సెంటర్లు ఏర్పాటుచేసి విద్యను అందించడం జరుగుతుందని అందులో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఉచితంగా బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు దాసరి వెంకట శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రావు, కన్నా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణకు పద్మశ్రీ ఇవ్వడం మాదిగ జాతికే గర్వకారణం



**గుడివాడ, మేజర్ న్యూస్:** మాదిగ జాతీకోసం అహర్నిషలు కృషి చేసి, ఉభయ తెలుగు రాష్ట్రల్లో ఆరోగ్యశ్రీ అమలు కావడానికి ప్రధాన కారణమైన మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడం గొప్ప విషయమాని ఎపిఎం ఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధకార్ పేర్కొన్నారు. ఈ విషయమై మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటూరి గంజేంద్ర, అదంకి కమల్, కొడాలి బాలు, ఐనపూడి సురేష్, పసలాది శేఖర్లతో కలసి కంచర్ల సుధాకార్ మాట్లాడుతూ మాదిగ జాతీ కోసం అనేక పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణను సాధించిన మందా కృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం జాతీకే గర్వకారణమన్నారు. నందమూరి బాలకృష్ణకు పద్మశ్రీ ఇవ్వడం పట్ల అభినందనలు తెలిజేశారు. తెలుగువారి ఆత్మగౌరవన్ని నిలబెట్టిన ఎన్.టి.ఆర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీజీవన్రామ్ లకు కూడా భారతరత్న ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పసలాది సుధాకర్, బాబురావు, కలపాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లతో కలిసి మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారికి అందిన అర్జీలు సమగ్రంగా పరిశీలించి తగిన విచారణ జరిపి నాణ్యమైన పరిష్కారం చూపాలని, ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలని అన్నారు. అందిన అర్జీలు గడువులోగానే పరిష్కరించాలన్నారు. ఏదో ఒక ఎండార్స్మెంట్ ఇచ్చి క్లోజ్ చేయడం వల్ల రీ ఓపెన్ అయ్యే అవకాశం ఉందని, అలాంటి వాటికి తావు లేకుండా సమగ్రంగా పరిష్కరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ వివిధ శాఖలలో కోర్టు కేసులలో తీసుకోవలసిన చర్యలు పట్ల వెంటనే స్పందించాలని, కోర్టు ధిక్కరణ కేసులు రాకుండా చూసుకోవాలన్నారు రిటిపిటిషన్ లపై కోర్టు ఇచ్చిన తుది ఆదేశాలు అమలు చేయాలన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యమైన పరిష్కారం రావడంలేదని అందువల్ల రీ ఓపెన్ అవుతున్నాయని, కొన్ని శాఖల్లో రీ ఓపెన్ అయినవి కూడా గడువు దాటిపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో ప్రభుత్వం ఇచ్చిన ప్రొఫార్మా అనుసరించాలని, కులం, ఉప కులం వివరాలుతో జారీ చేయవలసి ఉంటుందని తాసిల్దార్లకు సూచించారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు మాట్లాడుతూ కలెక్టరేట్లో పీజిఆర్ఎస్ నోడల్ అధికారి అర్జీల పరిష్కారం గురించి కొంతమంది జిల్లా అధికారులకు ఫోన్ చేసినప్పుడు ఫోన్ ఎత్తడం లేదని తెలిసిందని, వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. వాట్సాప్ గ్రూపులో ఎప్పటికప్పుడు ఇస్తున్న ఇన్స్ట్రక్షన్స్ పట్ల అప్రమత్తంగా ఉండి అమలు పరచాలన్నారు.కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ సమస్య పరిష్కారం కాక ఒకే దరఖాస్తుదారు పలుమార్లు రావడం గమనించామని, ఆ విధంగా జరగరాదని, అర్జీదారునితో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. టాప్ టెన్ డిపార్ట్మెంట్లకు లాగిన్లు ఇస్తున్నట్లు, వీరు పరిష్కరించిన అర్జీలకు ఆడిట్ చేయవలసి ఉంటుందని, పరిష్కరింపబడిన ప్రతి అర్జీదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం అయిందా లేదా, ఎలా పరిష్కరించారు తెలుసుకోవాలన్నారు. బందరు ఆర్డిఓ కే స్వాతి, జడ్పీ సీఈవో కే కన్నమ నాయుడు, డిపిఓ జె అరుణ, డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ శర్మిష్ట, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు



## తెలుగు భాషా వైభవ స్ఫూర్తి శ్రీకృష్ణ దేవరాయలు

### వేముల హజరత్తయ్య గుప్తా

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత దేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకడిగా అభిమానిస్తారు, ఆంధ్ర భోజుడిగా, సాహిత్య సమరాంగణ సార్వభౌముడు గా జనులెరిగిన, 20 సంవత్సరాలకే సామ్రాజ్యాధి నేత గా , తెలుగు భాషా వైభవ స్ఫూర్తి గా దేశ భాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మేధో సంపద్విరాజితుడు, విజయ నగర సామ్రాజ్య విస్తరణలో ఎంతోమంది రాజులను ఓడించిన ధీరోదాత్తుడు, సంస్కృతీ సంప్రదాయాల కు విలువ నిస్తూ, ఆముక్త మాల్యద , జాంబవతీ కళ్యాణము, మదాలస చరితం్న చింతామణి లాంటి అనేక గ్రంథాలను రచించి, ఆముక్త మాల్యద నీ శ్రీకాకులేంద్ర స్వామి కి అంకితమిచ్చిన సాహితీ సౌరభ సొగసరి అని, ఆయన సభలో అష్ట దిగ్గజాలైన పండిత వర్యులను కలిగి భువన విజయం గా ప్రసిద్ది కెక్కింది అని ప్రముఖ సాహితవేత్త వేముల హజర త్తయ్యగుప్తా అన్నారు. సభలో శ్రీ కృష్ణ దేవరాయకళా పీఠం గౌరవ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం, నాగ ఉమామహేశ్వర రావు , చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జోన్ క్రీడలలో గన్నవరం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**గన్నవరం, జనవరి 27, మేజర్ న్యూస్ :** ఈ నెల 24, 25 తేదీలలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో జరిగిన గన్నవరం సబ్ జోన్ కీడలలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నైపుణ్యం ప్రదర్శించి విజేతలు గా నిలిచారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి వి. రవి బాబు సోమవారం నాడు పత్రికలకు తెలిపారు. కాగా సీనియర్ బాలుర విభాగంలో ఖో ఖో ప్రథమ స్థానం, జూనియర్ ఖో ఖో ప్రథమ స్థానం, కబడ్డీ జూనియర్స్ విభాగం లో గన్నవరం, కేసరపల్లి సంయుక్త ప్రథమ స్థానం, షటిల్ బాడ్మింటన్ సీనియర్, జూనియర్ విభాగం లో ప్రథమ స్థానం, త్రో బాల్ సీనియర్ విభాగం ద్వితీయ స్థానం, సాఫ్ట్ బాల్ సీనియర్, జూనియర్ విభాగం లో పాఠశాల జట్లు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు రవి బాబు తెలిపారు. ప్రతిభ కనబరచి సెంట్రల్ జోన్ కు అర్హత సాధించిన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పాఠశాల వ్యాయమ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ ను అలాగే స్థానిక సాంఘీక సంక్షేమ వసతి గృహము విద్యార్థులను ప్రోత్సహించిన వార్డెన్ యం.ఐ. ప్రకాష్ ను రవి బాబు తో పాటు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## పెరటి కోళ్ల పెంపకంతో ఎంతో లాభం




**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై 6 రోజుల నైపుణ్యత శిక్షణా సోమవారం కెవికె సమన్వయకర్త డా. డి. సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. మహిళా రైతులకు ఇంటి పెరట్లో ఖాళీ స్థలాల్లో కొంచెంగా పెరటి కోళ్ల పెంపకం చేపట్టడం వలన తమ ఇంటికి కావాల్సిన అవసరతలు (గ్రుడ్లు) కొంత మేరకు తీర్చుకుని ఆదాయంను. పొందవచ్చు అన్నారు పశు వైద్య అధికారి డా పి మనోజ్ కుమార్ పెరటి కోళ్ల పెంపకం వలన కలిగే లాభాలు వాటి ప్రాముఖ్యత కోళ్ల పెంపకం ద్వారా లభించే ఉత్పత్తులను గురించి వివరించారు. డా. పద్మావతి, డా బి. నవీన్, డా. మంజు వాణి, డా కే. రేవతి, డా. లహరి, డా. వెంకట లక్ష్మీ, జి.కృష్ణ వేణి మహిళా రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించండి.. ఇంటికి క్షేమంగా చేరుకోండి





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నియమాలు పాటించండి.. ఇంటికి క్షేమంగా చేరుకోవాలని, మీకోసం మీ కుటుంబ సభ్యులకు ఎదురుచూస్తుం టారంటూ విజయవాడ ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఏఐఎంఈఈ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు వాహన చోదకులకు సోమవారం ట్రాఫిక్ పై అవగాహన కలిగించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఏడీసీపీ ఏ.ప్రసన్న కుమార్ విద్యార్థులతో మాట్లాడారు. ట్రాఫిక్ పట్ల వాహనదారులకు అవగాహన పెంచుతున్న ట్రాఫిక్ సీఐ రవి కుమార్, ఎస్ఐ జి.వి.ఎన్.కుమార్, సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు కూడా ఇలా పోలీసులతో కలిసి అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఏఐఎంఈఈ ఇంటర్నేషనల్ స్కూల్ 8వ,9వ తరగతుల విద్యార్థులు వాహనదారులతో సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, అలాగే తాము కూడా తమ తల్లితండ్రులు హెల్మెట్ గానీ, సీట్ బెల్ట్ ధరించక పోతే తాము వాహనం ఎక్కమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్ర్యమంలో పాల్గొన్న విద్యార్థులకు, వారిని ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని వాహనదారులు అభినందించారు.

# నారా లోకేష్‌ను ఎదుర్కోవడం ఎవ్వరి వల్ల సాధ్యం కాదు

## నిరుపేద కుటుంబాలకు తోపుడు బండ్లు అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** 175 అసెంబ్లీ సీట్లలో కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు పొందడంలో నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర పాత్ర చాలా ఉందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్ కు చెందన ఎం.డి.కరిమొల్లా, బొజ్జర్లపూడి సుమలతలకు స్వయం ఉపాధి చేసుకునే నిమిత్తం రూ.30 వేలు విలువ చేసే రెండు తోపుడు బండ్లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కోనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాయని చెప్పారు. యువగళం పాదయాత్ర ద్వారా తెల్సుకున్న సమస్యలను పరిష్కరించడం కూడా జరుగుతోందన్నారు. తెలుగు దేశం పార్టీకి మరో యాభై సంవత్సరాలు పాటు నాయకత్వానికి ఢోకా లేదని నారా లోకేష్ నిరూపించారని చెప్పారు. యువగళం పేరుతో ప్రజలను సమీక రించి ఒక ఉద్యమం మాదిరిగా నిర్వహించారని అన్నారు. యువగళం పాద యాత్ర తర్వాత నారా లోకేష్‌ను ఎదుర్కోవడం ఏవరి వల్ల సాధ్యం కాదని స్పష్టమైందన్నారు. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 164 సీట్లు కూటమి అభ్యర్థులు గెలుపొందారంటే నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర పాత్ర చాలా ఎక్కువుగా ఉందన్నారు. మంత్రిగా నారా లోకేష్ ప్రమాణస్వీ కారం చేసిన రోజు నుంచి ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తూ ప్రజా సమస్యలను స్వయంగా తెల్సుకుంటూ వాటిని పరిష్కరిస్తున్నారని అన్నారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 90 వేల ఓట్లకు పైగా అత్యధిక మెజార్టీతో నారా లోకేష్ గెలిచి అత్యధిక మెజార్టీ పొందిన జాబితాలో నారా లోకేష్ రెండో




స్థానంలో ఉన్నారని చెప్పారు. మంగళగిరిలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అక్కడి ప్రజల మన్ననలు నారా లోకేష్ పొందుతున్నారని అన్నారు. యువ గళం పాదయాత్ర చేపట్టిన రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నారా లోకేష్‌కు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీ ఆర్ మరణం తర్వాతా ముప్పై సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని సమర్ధవంతంగా నడిపారని, పదిహేను సంవ త్సరాలు తర్వాత నారా లోకష్ పార్టీ బాధ్యతలు తీసుకుని మరింత సమర్ధ వంతంగా పార్టీని నడుపుతారని అన్నారు. కార్పోరేటర్ పొట్లూరి సాయిబాబు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండటమే కాకుండా ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సహాయ కార్య క్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఈ డివిజన్‌లో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. డివిజన్‌లోని పేద కుటుంబాల జీవనోపాధికి రెండు తోపుడు బండ్లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొం త నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ముమ్మినేని ప్రసాద్, సాయిన బుజ్జి, తుమ్మల శ్రీను, కోడే సాంబశివరావు, యలమంచిలి రవీంద్ర, చలసాని రమణ, రాధావరపు యల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా కూటమి నెరవేరుస్తుంది

## రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారు : ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, జనవరి 27, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గంలో పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని చెరువుకొమ్ము పాలెం, కొత్త బెల్లంకొండ వారి పాలెం, పెద్దవరం గ్రామాలలో ఎన్ఆర్ఈజీ ఎస్ నిధుల క్రింద రూ. 35 లక్షల రూపాయల సీసీ రోడ్లు, 193:00 లక్షల రూపాయలు కోనాయపాలెం (కాట్రేనిపల్లి - పెద్దవరం) బండిపాలెం గ్రామ తారు (బీటీ) రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం గ్రామంలో 17 లక్షల 50 వేల రూపాయల సి సి రోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు. క్రక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లం కొండ వారి పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన క్రక్స్ యాజమాన్యం వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి పారు. సూపర్ సిక్స్ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిన్ డి.సి.పి.గా బాధ్యతలు స్వీకరించిన కె.జి.వి.సరిత



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధా రణ బదిలీల నేపథ్యంలో సి.ఐ.డి.లో వుమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్.పి. గా విధు లు నిర్వహిస్తున్న కె.జి.వి. సరితని ఎన్. టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ డి.సి.పి.గా బదిలీ చేశారు. ఈ సందర్భం గా కె.జి.వి. సరిత పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలోని అడ్మిన్ డి.సి.పి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబుని మర్యాదపూ ర్వకంగా కలిశారు.

## మందా కృష్ణ మాదిగకు తంగిరాల సౌమ్య అభినందనలు



**నందిగామ, జనవరి 27, మేజర్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ కి పద్మ శ్రీ అవార్డు రావడం సంతోషకరం అని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ సామాజిక సమస్యలపై ఉద్యమ శంఖం పూరించి ఎస్సీ వర్గీకరణ సాధనకు 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. 1980లలో విద్యార్థిదశలోనే కుల వివక్షతపై పోరాటం ప్రారంభించారు. కొంతకాలం పీపుల్స్ వార్లో పనిచేశారు. తర్వాత అందులోంచి బయటకు వచ్చి దళిత ఉద్యమకారుడిగా మారారు. 1997లో నారావారిపల్లె నుంచి హైదరాబాద్ వరకు 50రోజుల పాటు 1002 కిలోమీ టర్లు మహాపాదయాత్ర చేశారు. 2007 మేలో నిరవదిక నిరాహర దీక్ష చేశారు. నిరుడు ఆగస్థులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది.మంద కృష్ణ మాదిగ కి కేంద్రం ఇచ్చిన గౌరవం పద్మశ్రీ అని ఈ సందర్భంగా తెలియజేశారు..

## మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల పలువురు దళితుల హర్షం




**పామర్రు జనవరి 27 మేజర్ న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు, మాదిగలు దైవంగా భావించే మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడం పట్ల పమిడిముక్కల మండలం లోని పలువురు దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పమిడిముక్కల్లోని నీటిపారుదల శాఖ అతిథి గృహం ప్రాంగణంలో ఈ సందర్భంగా దళిత నాయకులు ఎంఎస్ పి మండల కన్వీనర్ వేల్పూరు మధు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్ సి వర్గీకరణ కూడా త్వరగా చేపట్టాలని ఈ సందర్భంగా దళిత నాయకులు కోరారు. కృష్ణమాదిగకు శు భాకాంక్షలు తెలియజేస్తూ రానున్న కాలంలో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాతూరి చంద్రపాల్, మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, అగినపర్రు సర్పంచ్ కోటా మణిరాజ్, మారపాక మహేశ్వరావు, కొక్కిలిగడ్డ ఆనంద్, కొడాలి కోటేశ్వరావు, తోడేటి ముత్తయ్య, ముళ్ళపూడి నాగార్జున, అద్దేపల్లి ఎసేబు, గురిందపల్లి ప్రసాద్ తదితరులు హాజరై మంద కృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999